ఆదివారం 16
మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 108

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231




☛కడపలో మహానాడులో మహిళలే కీలకం ☛తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

**భీమవరం,అక్షరవిజేత మార్చి15:** ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం.గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా వివరాలు 2లో

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై
# సీఈసీ చర్చలు



**న్యూఢిల్లీ,అక్షరవిజేత మార్చి15:** ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయా లన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగు తున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు -ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించను న్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నా రు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితా లను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల

## జాతీయ విద్యావిధానం
# హిందీని బలవంతంగా రుద్దలేదే

☛అలాంటప్పుడు దానిని వ్యతిరేకించడం సరికాదు
☛ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి




**భీమవరం, అక్షరవిజేత మార్చి15:** భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయ పడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించ లేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యూకే షన్ పాలసీ హిందీని అమలు చేయనప్పుడు.. దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ వివరాలు 2లో



# అదుపుతప్పి ప్రమాదానికి గురైన కారు

☛నలుగురు అక్కడిక్కడే దుర్మరణం

**శ్రీకాకుళం,అక్షరవిజేత మార్చి15:** శ్రీకాకుళం జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లావేరు మండలం బుడమూరు వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను తప్పించబోయి కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతపట్నం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

# పవన్‌కు సిద్ధాంతాలు లేవు.. ఊసరవెల్లిలా మారుతున్నారు : అంబటి రాంబాబు



**అమరావతి ,అక్షరవిజేత మార్చి15:** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఏ మాత్రం సిద్ధాంతాలు లేవని, ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో ఎవరికీ అర్థం కాదని , చివరికి ఆయనకు కూడా అర్థం కాదేమోనని వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. సమయనుకూలంగా ఊసరవెల్లిలా మారుతూ మభ్యపెడుతున్నాడని విమర్శించారు. వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిన్నటి జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగం తీరుపై విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రజానికానికి అండగా నిలబడు తామని హామీ ఇచ్చిన పవన్ గద్దె నెక్కిన తరువాత ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. **టీడీపీ కోసమే జనసేన ఆవిర్భావం..** నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టింది జనసేన పార్టీ అని పవన్ అంగీకరించడం సముచితంగా ఉందన్నారు. టీడీపీని నిలబెట్టేందుకే జనసేన రాజకీయ పార్టీ పుట్టిందని అన్నారు. వైసీపీ మొదటి నుంచి కూడా చెబుతున్నది ఇదేనని స్పష్టం చేశారు. జనసేనను బీ టీం వివరాలు 2లో



# వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

## పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం దంపతులు

**అమరావతి , మార్చి15:** వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. స్వామివారికి సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు వివరాలు 2లో

## ఏపీలో ఇద్దరు టీడీపీ నాయకులు
# దారుణ హత్య



**అమరావతి ,అక్షరవిజేత మార్చి15:** ఏపీలో దారుణం చోటు చేసుకుంది. 24 గంటల్లో చిత్తూరు, కర్నూలు జిల్లాలో ఇద్దరు టీడీపీ నాయకులు దారుణ హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలో టీడీపీ దారుణ హత్యకు గురయ్యారు. అతడి కుమారుడు సురేష్‌పై వైసీపీకి చెందిన వెంకటరమణ కొడవలితో దాడి చేసి గాయపరిచాడు. గాయపడ్డిన తండ్రి, కుమారుడిని మదనపల్లెలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మర్గమధ్యలో తండ్రి రామకృష్ణ మృతి చెందాడు. తీవ్ర గాయాలతో సురేష్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడని పోలీసులు వివరించారు. వెంకటరమణ వర్గీయు లపై పుంగనూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమో దు అయిందని వెల్లడించారు. ఎన్నికల్లో టీడీపీ గెలుపు సంబరాలు చేశారని గతంలోనూ రామకృష్ణ కుటుంబంపై దాడికి పాల్పడ్డారు.

రామకృష్ణ భార్య ఉమాదేవిని వెంకటరమణ వర్గీయులు కారుతో ఢీ కొట్టించగా వారిపై కేసులు నమోదయ్యాయి. కాగా నిన్న రాత్రి కర్నూలు జిల్లాలోని టీడీపీ నాయకుడు సంజన్న దారుణ హత్యకు గురయ్యాడు. షరీఫ్ నగర్‌లో నివాసముంటున్న సంజన్న రాత్రి నమాజ్ చేసుకోవడానికి స్థానిక ప్రార్థనా మందిరానికి వెళ్లగా అతడిపై వేటకొడవళ్లు, కత్తులతో దాడి చేసి చంపివేశారు. రాజకీయ కక్షల కారణంగానే హత్య జరిగిందని స్థానికులు ఆరోపించారు. మృత దేహాన్ని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు.

## పారిశుద్ధ్య కార్మికుడితో
# లోకేశ్ ముఖాముఖి

**అమరావతి ,అక్షరవిజేత మార్చి15:** స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్ద్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో ముఖాముఖి నిర్వహించారు. మంగళగిరి ఏకో పార్కులో పరిశుద్ధ్య కార్మికుడితో కలిసి చెత్తను తొలగించారు. చీపురు పట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. కార్మికుడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అని వివరాలు అడిగారు. తమ పిల్లలు ఇద్దరిని ప్రభుత్వం పాఠశాలలో చదివిస్తున్నాను అని తెలిపారు.మంగళగిరి అభివృద్ధికోసం ఏఏ పనులు చేపట్టాలని కార్మికుడిని ప్రశ్నించారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేయాలని అడిగారు. వీధిలో చేత్త వేయకుండా చెత్త బండ్లులో వాటిని వేస్తే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని కార్మికుడు సూచించాడు.



## జాతీయ విద్యావిధానం హిందీని బలవంతంగా రుద్దలేదే

(మొదటి పేజీ తరువాయి)

భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మల యాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతా లి, ఉర్దూ లేదా మరే ఇతర భాషనైనా ఎంచుకోవచ్చన్నవారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెం డాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసు కోవడం, పవన్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగా హనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శించా రు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషాపరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రానికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పవన్‌కు సిద్ధాంతాలు లేవు.. ఊసరవెల్లిలా మారుతున్నారు : అంబటి రాంబాబు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు కుట్రలో భాగమే కాపులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి టీడీపీకి ఓట్లు మళ్లించేందుకు జనసేన పార్టీ ఏర్పాటని ఆరోపించారు. ఆ పార్టీని పరోక్షంగా నడుపుతు న్నది చంద్రబాబేనని విమర్శించారు. గత ఎన్నిక ల్లో 175 సీట్లకు బదులు కేవలం 21 స్థానాల్లో మాత్రమే పోటీచేసి గెలిచిన జనసేనకు వందశా తం స్ట్రైకరేట్ వచ్చిందని గొప్పలు చెప్పుకుం టుందని విమర్శించారు. గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు టీడీపీ, వైసీపీ నుంచి టికెట్లు రాకపోవడంతో జనసేనలో చేరి గెలుపొందారని తెలిపారు. వందశాతం జనసేనకు చెందిన నాయకులెవ్వరూ కూడా గెలువలేదని విమర్శించారు. కూటమి ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. రాజకీయంలోకి వచ్చి ఆరోగ్యం చెడగొట్టుకున్నానని చెప్పుకోవడం విచిత్రంగా ఉందని తెలిపారు. కుటుంబ రాజకీయాలు సరికాదని పేర్కొన్న పవన్ కల్యాణ్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎందుకు అవకాశమిచ్చారని ప్రశ్నించారు. గద్దె నెక్కి ఏం సాధించారని ఆరోపించారు.

## వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. ÷ూజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాజధాని గ్రామా ల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

## పబ్లిక్ సర్వీసెస్ రూల్స్ మార్పు చేస్తూ ఉత్తర్వులు

**అమరావతి , మార్చి15:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 2018లో తీసుకొచ్చిన ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తున్నట్లు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ నోటిఫికేషన్ జారీ చేశారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, ఏర్పాటు లైసెన్సులను 15-21 రోజుల్లోగా జారీ చేసేలా సర్వీస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌లో మార్పులు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. పారిశ్రామిక, వాణిజ్య నిర్మాణాల్లో వినియోగించే లిఫ్టులు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, బిగింపు, లైసెన్సుల జారీ, రెన్యువల్ తదితర అనుమతుల కోసం ఈ సవరణ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ అంశానికి సంబంధించిన బిల్లును ఇటీవలే ఏపీ శాసనసభ కూడా ఆమోదించింది.

## భీమిలి బీచ్‌లో అక్రమ కట్టడాల తొలగింపు

### - హైకోర్టు ఆదేశాలతో రంగలోకి దిగిన అధికారులు

**విశాఖపట్టణం, మార్చి15:** విశాఖ జిల్లా భీమిలి బీచ్‌లో విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు పైపైన నిర్మాణాలను తొలగించి మమ అనిపించారు. పాక్షికంగా తొలగిచడంపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మరో మారు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాలు పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించింది.

## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ÷ట్ చేయటం. నేను ÷ట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్య కర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నిక లను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని' చెప్పారు.

## పవన్‌కల్యాణ్ మాటలకు చిరంజీవి ఫిదా:ట్విటర్ వేదికగా పోస్టు



**అమరావతి , మార్చి15:** జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్పీచ్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తమ్ముడు పవన్ స్పీచ్ చూసి ఫిదా అయిపోయానని అన్నారు. తమ్ముడి స్పీచ్ గురించి చెబుతూ చాలా ఎమోషల్ అయ్యారు. ట్విటర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రియమైన నా తమ్ముడు పవన్ కల్యాణ్.. జనసేన పార్టీ ఆవిర్భావ సభలో నువ్వు ఇచ్చిన స్పీచ్ చూసి ఫిదా అయిపో యాను. సభలో పాల్గొన్న అశేష జనసంద్రంలానే నా మనసు కూడా ఉప్పొంగిపోయింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకు డొచ్చాడన్న నమ్మకం మరింత బలపడింది. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమస్ఫూర్తితో నీ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నాను. జనసైనికులందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. గురువారం పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభలో జనసైనికులు, పవన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన స్పీచ్, మాట్లాడిన కొన్ని విషయాలు రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. స్పీచ్ మొదట్లోనే పవన్ కల్యాణ్ తెలంగాణ గురించి మాట్లాడారు. ఆంధ్ర గడ్డ మీద జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. నా తెలంగాణ కోటిరత నాల వీణ అంటూ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. 'కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన నాకు పునర్జన్మనిచ్చింది కొండ గట్టు ఆంజనేయ స్వామి దీవెనలు, నా అభిమానుల దీవెనలే. జనసేన పార్టీ జన్మస్థలం తెలంగాణ. నాకు గద్దర్ అంటే అభిమానం. నేను దారథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యాను. రుద్రవీణ వాయిస్తా అగ్నిధారలు కురిపిస్తా అనే మాట నిజం చేశాం' అని అన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ఎంపీ బైరెడ్డి శబరి సవాల్

### • అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి , మార్చి15:** వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 'ఏం అభివృద్ధి చేశారో చర్చించడానికి నేను సిద్ధం. సిద్దార్థ రెడ్డి సిద్ధమా' అంటూ ఎంపీ సవాల్ విసిరారు. 'బైరెడ్డి అంటే నేను... సిద్దార్థ రెడ్డి కాదు. కేసులు, అరెస్టుల గురించి సిద్దార్థ రెడ్డి మాట్లాడుతున్నారు.. అసలు అక్క అని చూడకుండా నాపై కేసులు పెట్టించారు.. మా కార్యకర్తలపై దాడులు చేయించారు. ఏనాడూ బయటకు రాని మా అమ్మపై వ్యక్తిగత విమర్శలు చేశారు. నేను మర్చిపోను. జగన్ తల్లిని, చెల్లిని ఎలా చేశారో.. ఇక్కడా అదే చేస్తున్నారు. చాలా రోజులుగా సోషల్ మీడియాలో వ్యూస్ రాలేదని సిద్ధార్థ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 నెలలుగా సిద్ధార్థ రెడ్డి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కార్యకర్తల గురించి మాట్లాడే హక్కు సిద్ధార్థ రెడ్డికి లేదన్నారు. ఫుల్ బాటిల్ వేయడం బాగా అలవాటైనట్టుంది అని ఎద్దేవా చేశారు. జగన్ మళ్ళీ రావాలని అనుకుంటున్నారని.. అయితే కల్తీ మద్యం, డ్రగ్స్, గంజాయి మళ్లీ రావాలని జగన్ రావాలనుకుంటున్నారా అని నిలదీశారు. వైసీపీ నేతల అవినీతిని తమ ప్రభుత్వం ఖచ్చితంగా బయట పెడుతుందని స్పష్టం చేశారు. సిద్ధార్థ రెడ్డి స్క్రిప్ట్ బాగా చదువుతారని.. సినిమాల్లో ట్రై చేసుకుంటే బెటర్ అంటూ ఉచిత సలహా ఇచ్చారు. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి బయటికి వస్తుందని... శిక్ష తప్పదని అన్నారు. స్కూలు పిల్లలకు కూడా డ్రగ్స్ అందుబాటులోకి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని తెలిపారు. డైవర్షన్ పాలిటిక్స్ అవసరం లేదని ఎంపీ తెలిపారు. కాగా.. కర్నూలులో హత్యకు గురైన సంజన్న కుటుంబాన్ని ఎంపీ బైరెడ్డి శబరి పరామర్శించారు. ఈ సందర్భంగా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు బైరెడ్డి శబరి. కక్షలకు, వర్గపోరుకు కుటుంబాలు బలి కాకూడదని.. సంజన్న కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా ఎంపీ అన్నారు. 'నా కుటుంబ సభ్యుడిని నేను కోల్పోయాను. సంజన్న కుటుంబానికి నేను అండగా ఉంటా. ఈ హత్య వెనుక ఉన్న వారిని ఎవరినీ వదలపెట్టను. హత్య చేసిన వారికి టీడీపీకి సంబంధం లేదు. ఇద్దరి మధ్య గొడవ ఉన్నా హత్యలు చేసుకోవడం తగదు. ఖచ్చితంగా అందరికీ శిక్ష పడుతుంది. ఇది ప్రీప్లాన్డ్‌గా జరిగినట్లు తెలుస్తోంది. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చూస్తాం. హంతకులు ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీకి ఓటు వేయాలని కత్తులు, కొడవల్లతో బెదిరిస్తూ తిరిగారు' అని ఎంపీ బైరెడ్డి శబరి వెల్లడించారు.



## మనిషి చేసే చిన్న తప్పు.. తన మనుగడకే పెద్ద ముప్పు



### • సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధిద్దాం
### • స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ మేరకు ప్రణాళిక

**విజయవాడ,మార్చి15:** మనిషి చేసే చిన్న తప్పు.. తన మనుగడకే పెద్ద ముప్పు అని.. ఒకసారి వాడి పడేసే ఎ÷-లాస్టిక్‌ను వినియోగించకుండా మనం చేసే ఓ చిరు ప్రయత్నం భావి తరాలకు బంగారు భవిష్యత్తుకు నాంది అని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమం శనివారం ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. తొలుత చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీ, విక్రయాల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఒకసారి వాడిపడేసే ఎ÷-లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా మనం ఈరోజు చేసుకునే సంకల్పం భావితరాలకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మనం ఒకరికి చెడుచేస్తే మనకూ చెడు జరుగుతుందని నమ్ముతాం.. మరి విచ్చలవిడిగా ఎ÷-లాస్టిక్ వస్తువులను వినియోగిస్తూ చేసే చెడు తప్పకుండా మనకు చెడు చేస్తుందన్నారు. మైక్రో ఎ÷-లాస్టిక్స్ రక్తంలో చేరి కేన్సర్ వంటి రోగాలకు కారణమవుతున్నాయని అధ్యయనాల్లో వెల్లడైందని.. జిల్లాలో సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్స్ నిషేధం అనే ఓ బృహత్తర కార్యక్రమం విజయవంతంగా అమలుచేయడంలో మహిళలతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ అయిన కలెక్టర్ లక్ష్మీశ.. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువుల వినియోగం దుష్పరిణామాలను చాలా బాగా వివరించారని పేర్కొన్నారు. వీటి భావాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ మంచి ఆలోచనతో పర్యావరణ హిత సమాజం దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ నిషేధం ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, పారిశ్రామిక యూనిట్లు, పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్‌యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా ప్రతిచోటా స్వచ్ఛతా పరిమళాలు వెల్లివిరియాలని.. స్వచ్ఛత ఔన్నత్యాన్ని చాటిచెప్పడంతో పాటు సింగిల్ యూజి? ఎ÷-లాస్టిక్‌ను వినియోగించకుండా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు వంటివి నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎ÷-లాస్టిక్ అనేది భూమిలో కనీసం 400 ఏళ్లపాటు అలానే ఉండిపోయి ఆపై మైక్రో ఎ÷-లాస్టిక్స్‌గా మారి వివిధ మార్గాల ద్వారా మన శరీరంలో చేరి ఆరోగ్యాన్ని ఛిద్రం చేస్తుందన్నారు. అందువల్ల క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వంటి వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఉదాహరణకు చికెన్ దుకాణానికి వెళ్లినప్పుడు పాలిథిన్ సంచుల్లో కాకుండా మనమే బాక్సు తీసుకెళ్లి చికెన్ తెచ్చుకునే క్రమశిక్షణ ఓ పెద్ద మార్పునకు దోహదం చేస్తుందన్నారు. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా మన ప్రవర్తనలో మార్పు రావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా, వినియోగించనీయకుండా ఓ ఉద్యమంగా ముందుకుతీసుకెళ్దామని.. మరో మంచి కార్యక్రమం జూపూడి నుంచి ప్రారంభం కావడం ఆనందంగా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గతంలో ఎ÷-లాస్టిక్ భూతం లేదని.. ఇప్పుడు అది మనల్ని చుట్టుముట్టేస్తోందని, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్స్ వినియోగంపై గట్టి నియంత్రణకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కృషిచేయనున్నట్లు తెలిపారు. మనం ఇప్పుడు మేలుకోకుంటే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా సీసీఎల్ఏ, కలెక్టర్, శాసనసభ్యులు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్లాప్ మిత్రాలను సత్కరించారు. ఈ రోజు నుంచి గ్రామంలో ఎలాంటి సింగిల్‌యూజ్ ఎ÷-లాస్టిక్ వస్తువూ వినియోగించం అని గ్రామసభలో తీర్మానించారు.ంధప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో నా వంతు కృషిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను.. అంటూ కలెక్టర్ లక్ష్మీశ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఓ జనరల్ స్టోర్‌కు వెళ్లి స్టోర్ యజమానికి సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్స్ వస్తువుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పాలిథిన్ సంచులు ఉపయోగించకుండా క్లాత్ బ్యాగులు, నార బ్యాగులు వంటి పర్యావరణహిత సంచులను ఉపయోగించేలా ప్రోత్సహించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర స్టిక్కర్లను అతికించారు. ÷ార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, సర్పంచ్ కె.దేవమాత, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# అగ్రిగోల్డ్ బాధితులపై ప్రభుత్వానిది కపట ప్రేమ..



**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లో ఇటీవలి కాలంలో నిత్యం నానుతున్న అంశం అగ్రిగోల్డ్ భూముల్లో ఉన్న వృక్ష సంపదను తరలించడం.ఇదే అంశంపై శనివారం నాడు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మెరుగు మురళీధర్‌తో కలసి వరికుంట పాడు మండలం లో ఉన్న అగ్రిగోల్డ్ భూములను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ అంశంపై కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వరికుంటపాడు అగ్రిగోల్డ్ భూములలో జరిగిన దోపిడీ బ్రిటిష్ కాలంలో కూడా జరిగి ఉండదని ఈ ప్రభుత్వం పాలన కన్నా బ్రిటిష్ పాలనే బాగుండేది అని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు.అగ్రిగోల్డ్ అంశం 2014 నుండి 2019 దాకా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హయాంలోనే అగ్రిగోల్డ్ కుంభకోణం జరిగిందని ఆరోజు నుంచి అగ్రిగోల్డ్ విషయంలో జరిగిన దోపిడిని అరికట్టవలసిందిగా అప్పుడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి మరియు ప్రతిపక్ష శాసనసభ్యులుగా ఉన్న మేము అందరం శాసనసభలో చంద్రబాబును నిలదీసిన ఏమాత్రం పట్టించుకోకుండా మొక్కుబడిగా సిఐడి కి కేసు అప్పగించానని చెప్పి ఆ రోజు నుంచే బాధితులపై వల్లమాలిన ప్రేమ చూపిస్తున్నారని తరలించిన వృక్ష సంపద కోర్టు తుది తీర్పు ద్వారా వారికి అందుతుందని ఆశతో ఉంటే తుది తీర్పు కోర్టు ఇవ్వకుండానే భాదీతూలకు చెందాల్సిన సొమ్మును కాజేసిన దానిపై మీడియాలో పలు కథనాలు వచ్చిన బాధితులు ఫిర్యాదులు చేసిన ఇటు రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని పోలీస్ డిపార్ట్మెంట్ గాని కట్టడి చేయకపోవడం దారుణమని మండిపడ్డారు ఇన్ని రోజులుగా నష్టపోయిన బాధితులు కోర్టు తీర్పు వస్తే ఎంతో కొంత దక్కుతుందని అని ఎదురుచూస్తున్న తరుణంలో 8దాదాపుగా 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న చెట్లను అనగా 4 నుంచి 5 సంవత్సరాల ఒకసారి కటింగ్ వస్తుందని అటువంటిది మూడు కటింగ్లకు వచ్చే చావ గలిగినటువంటి, బరువు గల చెట్లను ఎకరాకు 70 నుంచి 80 టన్నుల బరువు వచ్చే చెట్లను నరికి సొమ్ము చేసుకోవడం చంద్రబాబు సర్కార్ కు మాత్రమే చెల్లు అని ఆగ్రహించారు 70 ఎకరాల్లో ఉన్న సంపద విలువ సుమారు మూడున్నర కోట్లని ఆ సొమ్మును కాజేస్తే జిల్లా కలెక్టర్ గానీ,జిల్లా ఎస్పీ గానీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం నెల్లూరు జిల్లా చరిత్రలోనే మొదటిసారి అని ఇది వారి నిస్సహాయతకు నిదర్శనమని అన్నారు ఈ ప్రభుత్వం కేవలం సహజ సంపదను దోచి వారి కార్యకర్తలకు పంచడం కోసం మాత్రమే పనిచేస్తుందని చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ప్రతిపక్ష పార్టీ నాయకులకు కార్యకర్తలకు సానుభూతిపరులకు పనులు చేస్తే పాముకు పాలు పోసినట్టే అని అనడం దుర్మార్గమని చెప్పారు.ఈ ప్రభుత్వం ప్రతీకారం పై పెట్టిన శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన హామీలపై పెడితే మోసపోయిన ఆంధ్ర ప్రజలు ఎంతో కొంత శాంతిస్తారని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తగిన శాస్తి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని కార్యకర్తలని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉదయగిరి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,మెరుగ మురళీధర్ మరియు జడ్పిటిసిలు మండల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో స్నాతకోత్సవం





**అక్షర విజేత కుప్పం :** కుప్పం మండలంలోనికుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా స్నాత కోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఢిల్లీ బాబు విజయ్ కుమార్ శాస్త్రవేత్త, డి ఆర్ డి ఓ భారత ప్రభుత్వ సంస్థ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో డిగ్రీ పట్టా పొందడం ఒక గొప్ప మైలురాయిగా పేర్కొన్నారు. గొప్ప కలలు కనేందుకు వెనుకాడ కండి అనే నినాదాన్ని అందిపుచ్చుకోవాలని పట్టభద్రులను కోరారు. స్టార్టప్ ఎకో సిస్టంలో విప్లవాత్మక మార్పులకు సమయం సిద్ధంగా ఉందన్నారు. దృక్పదాలు, నైపుణ్యాలు నిజమైన ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు అందరూ వీటిని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ బీసీ నాగరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్,ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు,వైయస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ భాస్కరన్, విభాగధిపతులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**అక్షర విజేత, దేవరపల్లి:** తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 17వ తేదీ సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ లు మాణిక్యం తిరుమల దాసు, కె ఆర్ ఎస్ వి వి అప్పారావు లు తెలిపారు. మండలంలో 1132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని మండలంలోని దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిన్నాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షల నిర్వహణకు ఐదుగురు చీఫ్ సూపర్డెంట్లు,5 గురు డిపార్ట్మెంటల్ అధికారులు,59 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు సౌకర్యార్థం త్రాగునీరు, డెస్కు లు, మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ మాణిక్యం తిరుమల దాసు, కె ఆర్ ఎస్ వి వి అప్పారావు తెలిపారు.

# పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు రావాలి









**ప్రజల్లో చైతన్యం కోసం మంగళగిరి నియోజకవర్గంలో డోర్ టూ డోర్ ప్రచారం**
**స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం**
**మంగళగిరిలోని ఎకో పార్క్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్**
**పార్క్ లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి**
**పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి, ఘనంగా సత్కరించిన మంత్రి**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

**పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా.. తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు.ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్‌లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్ కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని,వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

**స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి**

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు.మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం,పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్‌గా తీర్చిదిద్దుతాం.అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి.అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం.ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం.మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి.మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి.చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ. 3కోట్లు వెచ్చిస్తున్నాం.పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1 నిలబెడతామని అన్నారు. ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ. 5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం












**ప్రజలు నాపై బాధ్యత పెట్టారు, కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందాం**
**పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిలో మార్పు కనిపిస్తోంది**
**పరిశుభ్రత కోసం అందరి సహాయ సహకారాలు కావాలి**
**ఆల్ఫా టీ స్టాల్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో ముఖాముఖిలో మంత్రి లోకేష్**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలు తనపై బాధ్యత పెట్టారని.. అందరం కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఆల్ఫా టీ స్టాల్ వద్ద పారిశుద్ధ కార్మికులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రజలంతా నిద్రపోయే సమయానికి పారిశుద్ధ కార్మికులు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారు. కార్మికులు అద్భుతంగా పనిచేస్తున్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో గడచిన 10 నెలల్లో మంగళగిరిలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల్లో కూడా చైతన్యం తీసుకువచ్చి రోడ్లపై చెత్త వేయకుండా చూడాలి. పారిశుద్ధ్యం, స్వచ్ఛతలో దేశంలోని అన్ని కార్పోరేషనల్లో మంగళగిరిని నెం.1గా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా సహకరించాలి. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, వారిని కూడా భాగస్వామ్యం చేయాలనేది చంద్రబాబుగారి ఆలోచన. పారిశుద్ధ్యం నిర్వహణకు అవసరమైన సామాగ్రిని కూడా రూ.90 లక్షలు వెచ్చించి అందుబాటులో ఉంచాం.

**పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం**

ముఖాముఖిలో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని ప్రాంతం కావడంతో జనాభా పెరిగారని, కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. వాహనాల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు.కార్మికులు,వాహనాల సంఖ్య పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అందడం లేదని పలువురు కార్మికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ..గతంలో ఆప్కాస్ ద్వారా గందరగోళం సృష్టించారని,ఇప్పుడు కార్పోరేషన్ లో విలీనంతో సమస్య ఉండదని, ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.మహిళా పారిశుద్ధ్య కార్మికులకు మరుగుదొడ్ల సౌకర్యం, కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని,ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని,ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు.మంగళగిరిలో మొదటి విడతలో 6 మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తామని, భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్ పైప్ లైన్ నిర్మిస్తామని,జూన్ నాటికి పనులు ప్రారంభించి ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భూగర్భ గ్యాస్, పవర్ కూడా అందిస్తాం.పారిశుద్ధ్యం నిర్వహణను స్ట్రీమ్ లైన్ చేస్తామన్నారు.

**ఇళ్లు లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తాం**

మంగళగిరిలో త్వరలో పట్టాలు పంపిణీ చేస్తాం. 11వేల మందిని అర్హులుగా గుర్తించాం. ఇళ్ల పట్టాలు అందించిన తర్వాత ఇళ్లు లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తాం.టిడ్కో ఇళ్ళ సముదాయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం. కమ్యూనిటీ భవనాలు, పార్క్‌లు, చెరువులు అభివృద్ధి చేస్తాం.ఎన్టీఆర్ సంజీవని ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు వైద్యం అందిస్తాం. ఆవులు, శునకాలు, పందుల సమస్యను పరిష్కరిస్తాం.వీధి దీపాలు ఏర్పాటుచేస్తాం.అన్ని రంగాల్లో మంగళగిరిని నెం.1 గా తీర్చిదిద్దుతాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ మెజార్టీతో గెలిపించారు.ప్రజలు నాపై బాధ్యత పెట్టారు. అందరూ కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందాం.స్వర్ణకారులకు అండగా ఉంటాం.అమరావతి నిర్మాణ పనులు ఏప్రిల్ నుంచి మొదలుపెడతాం.గంజాయి నియంత్రణకు యుద్ధమే చేస్తున్నామని చెప్పారు. ఆరు నెలలకు ఒకసారి సమావేశమై మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని భరోసా ఇచ్చారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులను మంత్రి లోకేష్ సత్కరించారు. అందరితో కలిసి ఫోటోలు దిగారు. సామాన్యుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

**పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతా శాతం పెంపునకు లోపాయి కారి ప్రయత్నాలు..**

# ఆందోళన చెందుతున్న మెరిట్ విద్యార్థులు..

**పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ప్రజల విజ్ఞప్తి**






**అక్షర విజేత అరకులోయ:** ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ఇప్పటినుండే లోపాయికారి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అరకులోయ,అనంతగిరి, డంబ్రిగుడ మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు,వివిధ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు భారీగా ఉత్తీర్ణతా శాతం పెంచి ఉన్నతాధి.కారుల వద్ద ప్రశంసలు పొందాలన్నా సంకల్పంతో ఉపాధ్యాయులు పలు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది. వార్డెన్‌లకు, ప్రధానోపాధ్యాయులకు, ఇతర ఉపాధ్యాయులకు రహస్య సమావేశాలు నిర్వహిస్తూ పది పరీక్షల్లో ఏ విధంగా ఉత్తీర్ణతా శాతం పెంచాలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది. ముఖ్యంగా 10 పరీక్షలు వ్రాసే విద్యార్థులతో మాస్ కాపీ చేయించాలన్న లక్ష్యంతో ఉపాధ్యాయులు ఉన్నట్లు సమాచారం.పది పరీక్షలు కట్టుదిట్టంగా,మాస్ కాపీయింగ్ తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి, జాయింట్ కలెక్టర్ ఇప్పటికే అన్ని ఆశ్రమ, ప్రభుత్వ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాలతో పరీక్షలు కట్టుదిట్టంగా జరిగితే ఉత్తీర్ణతా శాతం ఘననీయంగా తగ్గుతుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలోనే లోపాయికారిగా బాహ్య ప్రపంచానికి తెలియకుండా మాస్ కాపీంగుకు తెర లేపాలన్న ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యా యులు సక్రమంగా విధులకు హాజరు అవుతున్నప్పటికీ సకాలం లో పాఠ్యాంశాలు పూర్తి చేయలేదని కథనాలు ఇక్కడ విస్తృతంగా వినిపిస్తున్నాయి. పాఠ్యాంశాలు పూర్తి చేయకపోతే విద్యార్థులు 10 పరీక్షలు ఏ విధంగా సొంతంగా రాయగలుగుతారని తల్లిదండ్రు లు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఉత్తీర్ణత శాతం పెంపునకు ఉపాధ్యాయులు ప్రయత్నాలు చేస్తున్నారనే విషయం ఆ నోట ఈ నోట తెలుసుకుంటున్న బాగా చదివిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.తాము కష్టపడి పరీక్షలు రాసి ర్యాంకులు తెచ్చుకుంటామని అయితే చదవకుండా ఉపా ధ్యాయుల సహాయంతో ర్యాంకులు విద్యార్థులు తెచ్చుకుంటే తాము తీవ్ర నిరాశా నిస్పృహలకు గురికావలసి వస్తుందని మెరి టు విద్యార్థులు తల్లిదండ్రుల వద్ద వాపోతున్నారు. జిల్లా అధికా రులు ఈ సమస్యపై దృష్టి సారించి పదో తరగతి పరీక్షలలో మాస్ కాపీంగుకు తావు లేకుండా పగడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అప్పుడే మెరిట్ విద్యార్థులకు సరియైన న్యాయం జరుగుతుందని వారు అంటున్నారు. పరీక్షా కేంద్రాలలో ప్రత్యేక సిట్టింగ్ స్కడలను ఏర్పాటు చేయడమే కాకుండా, మొబైల్ స్కాడలను కూడా ఏర్పాటుచేసి పరీక్షలు కట్టుదిట్టముగా జరిగేలా అధికారులు చర్య లు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. లోపాయి కారి మాస్ కాపీయింగ్ వల్ల అనేక అనర్థాలు కూడా ఉన్నాయని ప్రజలు అధికారులకు గుర్తు చేస్తున్నారు.

## ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ చేసిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి



**అక్షర విజేత ఎమ్మిగనూరు :** మంత్రాలయం 2025 ఏపియుడబ్ల్యూజే డైరీని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మంచాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం ఎమ్మిగనూరులో భీమ నిలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి ఏపియుడబ్ల్యూజే డైరీ ని జర్నలిస్టుల అధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏపియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డి ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విలేకరులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రధాన కార్యదర్శి హుశేని, కోశాధికారి షాబువలి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు,సాగర్,మండల గౌరవాధ్యక్షులు రానోజిరావు, మండల అధ్యక్షులు భీమరాయ, నాగరాజు, శివ రాం, వడ్డే వెంకట్ ఉన్నారు..

# అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి నివేశ స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి






**గత కొన్ని దశాబ్దాలుగా కొండ పోరంబోకు, రైల్వే, చెరువు అసైడ్, అటవీ భూముల్లో నివసిస్తున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్**
**నివాసానికి అనువైన ప్రాంతాలలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలి**
**నిరుపేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలి**
**సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య**





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మంగళగిరి పట్టణం లోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గరనుండి నిరుపేదలతో కలిసి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వరకు అర్జీ దారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నిరసనను తెలియజేశారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులకు లబ్ధిదారులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిలబడి పోరాడేది సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. అర్హత కలిగిన నిరుపేదాలందరకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ఎన్నికల సందర్భంగా ఎన్నికల హామీలలో భాగంగా నియోజకవర్గ పరిధిలో 20వేల మందికి ఇంటి నివేశస్థలాలతోపాటు పట్టాలిస్తానన్న హామీని అమలు చేయాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో నివాసయోగ్యం కానీ ప్రదేశాలలో ఇంటి స్థలాలు ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇచ్చిన స్థలాలు లబ్ధిదారులకు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారుల అందరికీ నివాసయోగ్యమైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా కొండ పోరంబోకు, రైల్వే, అసైన్డ్, చెరువు భూములలో గత కొన్ని దశాబ్దాలుగా ఇల్లు వేసుకొని నివసిస్తున్న వారందరికీ ఇంటి పట్టాలను త్వరితగతిన ఇవ్వాలని చెప్పి ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ఎన్నికల హామీ మేరకు కట్టుబడి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు,నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాలలో దశాబ్ద కాలాలుగా ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో ప్రభుత్వ భూములలో ఎర్రజెండా పాతి వాటిని పేదలకు అందజేస్తామని జంగాల అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉన్న అర్హులైన నిరుపేదలందరికీ పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు స్థలాలు ఇచ్చి, గత కొన్ని దశాబ్దాలు గా ఆయా ప్రాంతాలలోని ఇల్లు వేసుకొని నివసిస్తున్న అందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఇళ్ల స్థలాలు ఇంటి పట్టాలు ఇచ్చేవరకు సిపిఐ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, తుడుమెళ్ళ వెంకటయ్య, పంతగాని మరియదాసు, రాచకొండ శివ, చిన్ని సత్యనారాయణ, గండికోట దుర్గారావు, జవ్వాది సాంబశివరావు, ఉయ్యాల సత్యనారాయణ, పాలెం నాసరయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ మంగళగిరి ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలి







**ఏడాదిలోగా ఎంటీఎంసీని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతాం**
**ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి**
**తల్లిదండ్రులు కూడా పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి**
**ఎంటీఎంసీ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి లోకేష్**



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** స్వచ్ఛ మంగళగిరి ఉద్యమంలో నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్‌కు అధికారులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. మొదట మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత స్టాల్స్‌ను పరిశీలించారు. డ్రాయింగ్ లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేశారు.స్వచ్ఛ మంగళగిరి పోస్టర్?ను, బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. అధికారులు, నాయకులు, విద్యార్థులతో స్వచ్ఛ మంగళగిరి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. మన ఇంటి నుంచి వెలువడే వ్యర్థాల నిర్వహణ భాధ్యత మనమే తీసుకోవాలన్నారు. మన ఇంట్లో వెలువడే చెత్తను బహిరంగ ప్రదేశాలలో,ఖాళీ స్థలాలు, మురుగు కాలువల్లో వేయకుండా ప్రతి రోజు మన ఇంటి ముందుకు వచ్చే నగరపాలక సంస్థ వాహనాలకు అందజేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామని అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గాన్ని స్వచ్ఛ మంగళగిరిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమానికి స్వీకారం చుట్టినట్లు చెప్పారు. నేను కోరిన వెంటన SAEL, సంస్థ, దివిస్ సంస్థలు సీఎస్ఆర్ కింద నిధులు ఇవ్వడంతో పాటు స్వచ్ఛ మంగళగిరికి సపోర్ట్ చేస్తున్నట్లు చెప్పారు. SAEL సంస్థ రూ. కోటి 25 లక్షలతో అన్ని సచివాలయాలకు శానిటేషన్ కిట్స్ అందజేయగా, దివిస్ సంస్థ స్వచ్ఛ అంబాసిడర్స్‌కి జీతాలు చెల్లిస్తున్నారని అన్నారు.

**ఏడాదిలోగా ఎంటీఎంసీని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతాం**

స్వచ్ఛ-మంగళగిరి ప్రత్యేక డ్రైవ్ ద్వారా 365 రోజుల్లో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను దేశంలోనే చెత్త రహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. దీని కోసం అందరిలోను చైతన్యం రావాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మన ఆలోచనలు కూడా శుభ్రంగా ఉంటాయన్నారు. అందుకోసమే మంగళగిరిలో పార్కులు, చెరువులను అభివృద్ధి చేయడంతో పాటు పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన కిట్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు.కమిషనర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు బాగా పనిచేస్తున్నారు.ఇంకా కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.త్వరలో భూగర్భ డ్రైనేజీ, భూగర్భ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అక్కడక్కడ డ్రైనేజీలు పూడుకుపోవడానికి మనం వేసే వ్యర్థాలే కారణమన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.నెల రోజుల్లో అన్ని సచివా లయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా పారిశుద్ధ్యంపై ఇంటింటి అవగాహన కల్పించడం పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అందుకోసం అన్ని సచివాలయాలకు పారిశుద్ధ్య కిట్స్ అందజేయడంతో పాటు 70 మంది అదనపు పారిశుద్ధ్య కార్మికులను తాత్కాలికంగా నియమించడం జరిగిందన్నారు.

# అభివృద్ధి అనేది విద్యతోనే సాధ్యం...

**ఎస్ఆర్ కేఆర్ కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే అంజిబాబు...**










**అక్షరవిజేత,భీమవరం :** కిలో బియ్యం ఇస్తే ఆకలి తీరుతుందని, ఇళ్ళు ఇస్తే నిడ వస్తుందని, అదే విద్యను అందిస్తే అభివృద్ధికి సూత్రదారుడు అవుతాడని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. యువత వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి అనేది విద్య వల్లే సాధ్యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. భీమవరం ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల 45వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులు అవకాశాలు మెండుగా ఉన్నాయని, రానున్న రోజులన్ని యువత కేనని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు ఎస్ఆర్ కేఆర్ పేరు అలానే ఉంటుందని, 1980 లో 3 బ్రాంచ్ లతో ప్రారంభమై నేడు 12 బ్రాంచ్ లతో 8 వేల మంది విద్యార్థులు,1000 స్టాఫ్‌తో ఒక వెలుగు తీసుకుని వచ్చిందన్నారు ఈ కళాశాల లో సీట్ లభించడం ఎంతో అరుదని, ఇక్కడ చదివితే ఉద్యోగం ఖచ్చితంగా వస్తుందన్నారు. విద్యా అభివృద్ధికి ఈ కళాశాల ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. కళాశాల ప్రెసిడెంట్ సాగి ప్రసాద్ రాజు, సెక్రటరి సాగి నిషాంత్ వర్మ, డైరెక్టర్ జగపతి రాజు, ప్రిన్సిపాల్ కెవి మురళీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు

# స్నేహపూర్వకమైన విధానాల ద్వారానే వివాదాలు పరిష్కరించుకోవాలి





హైకోర్టు న్యాయమూర్తి చీమలపాటి రవి






అక్షర విజేత మంగళగిరి:కోర్టు గుమ్మం తొక్కకుండానే ప్రత్యామ్నాయ విధానాల ద్వారా వివాదాల పరిష్కారం చౌకగా మరియు సత్వర న్యాయం పొందవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు గౌరవ న్యాయమూర్తి చీమలపాటి రవి అన్నారు. శనివారం ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్ సెమినార్ హాలులో 'ఏషియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్' సంస్థతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ సంయుక్తంగా నిర్వహించిన ఒక్కరోజు కార్యశిబిరానికి చీమల పాటి రవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులందరూ వీలైనంతవరకు స్నేహపూర్వకమైన విధానాల ద్వారా ముఖ్యంగా చట్టప్రకారమైన ఆర్బిట్రేషన్ అనగా మధ్యవర్తిత్వపు పద్ధతిలో కోర్టు వెలుపల వివాదాలను పరిష్కరించుకుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయని సూచించారు.వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.గంగాధర్ రావు ప్రస్తావించినట్లు ఆర్బిట్రేషన్ చట్టం ముందు నుంచి మన దేశంలో రచ్చబండ విధానం ద్వారా పెద్దలు తీర్పు చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేస్తూ గంగాధర్ రావు మాటలని ఏకీభవించారు. రవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ న్యాయ విద్యార్థులు అన్ని రంగాల వలే వారి రంగంలో కూడా నూరు శాతం విజయం సాధించే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే క్రమశిక్షణ, సహనం వంటి లక్షణాలతో శ్రమించాలని పిలుపునిచ్చారు. గతంలో ప్రజల్లో నిజాయితీ, సోదర భావాలు ఉండటం కారణంగా గ్రామ పెద్దల తీర్పులతో వివాదాలు సత్వరమే పరిష్కారం అయ్యేవన్న సంగతిని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మారిన కాలమానం ప్రకారం మనలో కోరికలు అధికమై అహంతో ప్రతిదీ లిటిగేషన్‌కే ప్రాధాన్యమిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా పరిష్కారం కానీ కేసుల సంఖ్య ఐదు కోట్లను దాటిపోవడం మనందరినీ భయభ్రాంతులకు గురి చేసే విషయంగా చెప్పుకొచ్చారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర్ రావు మాట్లాడుతూ తనకి ఎంతో మంది న్యాయవాదులతో పరిచయాలు ఉన్నప్పటికీ ఏనాడు కోర్టు గుమ్మం తొక్కే పరిస్థితిరాకపోవడం అదృష్టమని చెప్పారు. అయితే తమ తాతల కాలంలో రచ్చబండ విధానంలో ముత్తాత మరియు తాత ఆ గ్రామస్తుల వివాదాలని పరిష్కరిస్తుంటే తద్వారా తన కుటుంబానికి దక్కిన కీర్తిని అనుభవిస్తూ తాము చాలా గర్వించే వారమని ఆయన తన గతాన్ని సభకు వివరించారు. విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ కె.రత్నషీలామణి మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ వంటి విధానం ఎక్కువమందికి అవగాహన లేకపోవడం వలన కేసుల సంఖ్య అధికమైపోతుందని విచారం వ్యక్తం చేశారు. అసలు వివాదాలు పెరిగిపోవటానికి చాలామంది న్యాయం కోసం కాకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం కోర్టు గుమ్మాన్ని ఆశ్రయిస్తున్నారని చెప్పారు.రిజిస్ట్రార్ జి.సింహాచలం మాట్లాడుతూ ముఖ్యఅతిథి మరియు గౌరవ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవి లాంటి వారు ఇప్పటికీ తమ తండ్రి మాటని జవదాటకుండా సాధిస్తున్న విజయాలు చూస్తుంటే ఆనాటి రామాయణ పద్ధతులు ఈనాడు కూడా సత్ఫలితాలనిస్తూ ఇలాంటి వారిని గొప్ప శిఖరాలకు చేర్చేలా చేస్తున్నాయని కొనియాడారు.గౌరవ అతిథి సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది ఆర్.శాంతన కృష్ణన్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయవిద్యలో ఆర్బిట్రేషన్‌ను ఒక సబ్జెక్టుగా తీసుకువచ్చి ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. అయితే కేంద్రం మీడియేషన్ చట్టాన్ని 2023లో తీసుకువచ్చినప్పటికీ అమలుకు శ్రీకారం చుట్టకపోవడం ఎంతో విచారకరమని అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తమ న్యాయవిభాగం ద్వారా న్యాయవాదులకు, విద్యార్థులకు ఇలాంటి వర్క్ షాప్‌లు నిర్వహిస్తూ వివాదరహిత సమాజ నిర్మాణానికి పూనుకోవటం ఎంతో అభినందనీయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కార్య శిబిరం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్.ఎల్ జయశ్రీ తన అధ్యక్ష ఉపన్యాసంలో ఆర్బిట్రేషన్ చట్టం గురించి కూలంకుషంగా వివరించి అందులో న్యాయవాదుల పాత్రని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చివరిగా ఏసీఐఏఎం కో ఫౌండర్ డాక్టర్ సూర్య రాజు, వర్సిటీ రిజిస్ట్రార్‌లు న్యాయ విద్యార్థుల ఇంటర్న్ షిప్‌కు సంబంధించిన అవగాహన ఒప్పంద పత్రాలను మార్పిడి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, వర్సిటీ లీగల్ అడ్వైజర్ నర్రా శ్రీనివాసు, డాక్టర్ పివెంకటరమణ, డాక్టర్ నూతక్కి సతీష్, డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ ఘంటా సతీష్ కుమార్, డాక్ట్టర్ జ్యోతి సంపూర్ణ, బి.వి.చెన్నారావు, పరుచూరు కుమారి, ఆంగ్ల అధ్యాపకులు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ అభిలాష్ గోపీనాథన్, ఇందిరా ప్రియదర్శిని లా కాలేజ్ ప్రిన్సిపాల్ నటరాజ్, మరియు వర్సిటీ, అనుబంధ కళాశాలల న్యాయ విద్యార్థిని విద్యార్థులు, వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




అక్షరవిజేత,. చింతలపూడి:-ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్ పారిశుధ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పేపర్ వస్తువులు వినియోగించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని రోషన్ కుమార్ హితవు పలికారుప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మున్సిపల్ కమిషనర్ పావని మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించి వాతావరణం కలుషితం కాకుండా భూమిని ప్రకృతిని కాపాడాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో పురపాలక ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూటమి నాయకులు పాల్గొన్నారు

# నందికొట్కూరులో మహిళ దారుణ హత్య..



అనుమానంతో భార్యను చంపిన భర్త.





అక్షర విజేత నందికొట్కూరు: నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మహిళను దారుణంగా చంపిన శనివారం వెలుగులోకి వచ్చింది. బావ ఇలా ఉన్నాయి నందికొట్కూరు పట్టణంలోని ఆత్మకూరు రోడ్డులో గల బైరెడ్డి శేష శేనా రెడ్డి నగర్ లో నివసిస్తున్న అబ్దుల్లా తన భార్య షేక్ నజిమూన్(21) పై అనుమానంతో శుక్రవారం ఆమెను అతి దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. బండి ఆత్మకూర్ కు చెందిన నజీమూన్ కు నందికొట్కూరు కు చెందిన అబ్దుల్లాకు గత మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది వీరికి ఒక కూతురు ఉంది. గత కొంతకాలంగా భార్య సెల్ ఫోన్ తో మాట్లాడుతూ ఉండేదని అబ్దుల్లాకు తల్లి చెప్పడంతో భార్యపై అనుమానం పెంచుకున్న అబ్దుల్లా శుక్రవారం దారుణ హత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఉన్న ఈ లెక్కతీతో ఆమెపై దాడి చేసి కట్టెతో కొట్టడంతో తీవ్ర గాయాల పాలైన నజీమూ న్ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్యులు ఆమెను పరిశీలించి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోని చనిపోయిందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహిళా దారుణ హత్యపై ఆత్మకూరు డిఎస్పి ఆర్ రామాంజనేయ శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. డీఎస్పీ వెంట నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం నందికొట్కూర్ పట్టణ ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ఆఫీసును వార్షిక తనిఖీ లు నిర్వహించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్



అక్షరవిజేత,. జంగారెడ్డిగూడెం:పోలీస్ స్టేషన్లకు వచ్చే నిరుపేదలు, వృద్ధులు, మహిళల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి.స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలి. పోలీస్ అధికారులు బేసిక్ & విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ చేపట్టాలి.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలి. గంజాయి రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు చేపట్టాలి.చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. తరుచుగా రిపోర్ట్ అవుతున్న నేరాలను విశ్లేషించాలి. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి జిల్లా ఎస్పీ తగిన సూచనలు, సలహాలు , ఆదేశాలు ఇచ్చినారుఅన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీని మరింత ముమ్మరం చేసి, అనుమానాస్పద వ్యక్తుల యొక్క కదలికలపై నిఘా నిర్వహించి ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయాలి.రౌడీ షీటర్లు, చెడు నడత గల వ్యక్తుల వివరాలు సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి.ప్రజలకు సైబర్ నేరాల ప్రమాదాలు వివరించి, అవగాహన కల్పించాలి. సైబర్ నేరాలపై సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్థాలను గురించి ప్రజలకు మహిళలకు మరియు బాలికలకు స్కూలు కాలేజీల వద్ద పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కి తెలియజేసిన వారికి సహాయం అందిస్తారనే విషయాలపై అవగాహనను కల్పించాలని పబ్లిక్ గ్రీవెన్స్ నందు ప్రజల ఇచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి, సంబంధిత పోర్టల్‌లో నివేదికలు అప్‌లోడ్ చేయాలి. జి.ఎం.ఎస్.కే.ల ద్వారా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.మహిళలు, బాలికల సంరక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ను మహిళలు బాలికల యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలి. స్కూళ్లు, కాలేజీ ల్లో శక్తి యాప్ ను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని,ఆపద సమయాలలో మరియు అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ను గాని లేదా డయల్ 112 గాని సమాచారాన్ని అందించిన ఎడల నిమిషాల వ్యవధిలో బాధితులకు సహాయం అందించబడుతుందని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు దశ దిశను నిర్దేశించిన జిల్లా ఎస్పీ జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదాం

వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



అక్షర విజేత మంత్రాలయం :మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదామని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ప్రజలను కోరారు. శనివారం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి. రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ మంత్రాలయం నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఎంటిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ వరుస లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులతో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఉందని గ్రామంలోని ప్రతి ఒక్కరూ పొడి చెత్తను తడి చెత్తను వేరు వేరుగా చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి వేసి సహకరించాలని కోరారు. చెత్తను తమ డస్ట్ బిన్ లో వేసి తీసి పెట్టుకోవాలని పరిశుభ్రతకు ఎప్పటికప్పుడు సహకరించి స్వచ్ఛత కలిగిన మంత్రాలయం పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దే అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు సచివాలయ ఉద్యోగులు వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ ఎన్ ఆర్ ఇజియస్ టిఏ కృష్ణ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మాదిగ సంజన్న ను చంపిన నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలి

బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకలడోన దేవపుత్ర



అక్షర విజేత మంత్రాలయం :మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో తన స్వగృహం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర మాట్లాడుతూ కర్నూల్ నగరం షరీఫ్ నగర్ కు చెందిన టిడిపి నేత మాదిగ సంజన్న అత్యంత కిరాతకంగా, పాషవికంగా, ఆటవికంగా చంపిన ముద్దాయిలను, నిందితులను తక్షణమే రిమాండ్ చేసి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ ,శిక్ష విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా మాదిగ సంజన్న కుమారుడు చెప్పిన వాంగ్మూలం ప్రకారం పెత్తందారుల కులాలైన సుదర్శన్ రెడ్డి ,శివారెడ్డి నీ అదుపులోకి తీసుకొని రౌడీషీటర్ అంజి కు ఉరిశిక్ష విధించి భాదిత కుటుంబానికి న్యాయం చేసి, కర్నూల్ నగరంలో ఇలాంటి హత్యలు, మారానహోమాలు జరగకుండా కర్నూల్ జిల్లా ఎస్పీ పటిష్ట బంధ చేయాలని మాట్లాడారు.

# ఆర్ సి యం చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



అక్షరవిజేత,. కామవరపుకోట:- స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకుంటే గమనం లేదు స్త్రీ లేకుంటే అసలు సృష్టే లేదు అని చింతలపూడి శాసన సభ్యులు రోషన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం కుటుంబానికి త్యాగం చేస్తారని, అంతటి గొప్ప మహిళలకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళల కోసం ప్రత్యేకంగా కామవరపుకోట ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ బివి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలను సత్కరించారు. నారీ శక్తికి వందనం అంటూ ఎమ్మెల్యే కీర్తించారు. ఏలూరు పీఠాధిపతి మోస్ట్ రెవ.బిషప్ జయరావు పొలిమేర మాట్లాడుతూ రోమ్ నగరం లో ఉన్న పోప్ నుంచి మహిళకు ఇవ్వాల్సిన గౌరవం, యువత మహిళల పట్ల ఎలా నడుచుకోవాలి అనే విషయాలను చక్కగా వివరించారు.కార్యక్రమంలో గురువులు కన్యస్త్రీలు, ఏలూరు పీఠం నుంచి అధిక సంఖ్యలో మహిళలు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



అక్షర విజేత రాజవొమ్మంగి:అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్న గూడెం గ్రామం బాలుర గురుకుల ఆశ్రమ పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థుల కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాందోళన చెందవద్దని మానసిక ప్రశాంతతతో ఉండి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని తాము చదివిన పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయటానికి ప్లాంకులు అందజేశారు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు సతీష్ మరియు బోడారపు కృష్ణ మాస్టారులు విద్యార్థులకు పరీక్షలకు పెన్నులు స్కేల్స్ మరియు ఫైల్స్ అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడీలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..





**అక్షర విజేత అనంతగిరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహణకు అందరూ భాగస్వామ్యం కావాలని అనంతగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అదనపు సిడిపిఓ అత్యుతాంబ పిలుపునిచ్చారు. శనివారం చిలకలగడ్డ అంగన్ వాడి కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రతీ నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.పరిసరాల్లో ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం.ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులతో పాటు మనందరిదని అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్ధి ఫైళ్లను, ఫర్నీచర్‌ను క్రమ పద్ధతిలో ఉంచుకోవడం,ప్రజల రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అడ్డంకులు లేకుండా చేయడం వంటివి అందులో భాగం నెలకో అంశాన్ని థీమ్‌గా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.గత జనవరిలో 'న్యూ ఇయర్...క్లీన్ స్టార్ట్'అని అమలు చేశారు.ఇప్పుడు ఫిబ్రవరిలో 'మన మూలాలు..మన బలాలు' అనే అంశాన్ని తీసుకున్నారన్నారు.అలాగే ఈ నెలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర అనే అంశంతో కాలుష్యం లేని పర్యావరణం,ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ,స్వచ్ఛమైన నీటి వనరులు,ఇళ్లు,గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలన్నారు.అనంతరం అంగన్వాడి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతిప్రియ, అంగన్వాడీ కార్యకర్త పార్వతి మరియు తదితరులు పాల్గొన్నారు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఏర్పాట్లు చేయాలి వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



**అక్షర విజేత మంత్రాలయం:** మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్రనగర్ కాలనీలోని సెల్ టవర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీకారం చుట్టినట్లు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఎంపిపి గిరిజమ్మ సూచన మేరకు మండల గ్రాంట్ కింద రూ 17 లక్షల రూపాయలతో అడుగు ఎత్తు పైపులతో 500 మీటర్లు మేరా డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో రాంపురం రెడ్డి సోదలు భూమి పూజ చేసిన అనంతరం పనులు మొదలు పెడతామని చెప్పారు.

# వేసవిలో రక్షణ



ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు పెద్దపెద్ద వృక్షాలే వాడిపోతున్నాయి. ఇక పెరటి మొక్కల సంగతి వేరే చెప్పాలా? ఈ క్రమంలో పెరటి మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.వేసవికాలమని కుండీల్లోని మొక్కలకు అదేపనిగా నీరు పోస్తుంటారు కొందరు. ఇది మొక్కకు చాలా కీడు చేస్తుంది. మొక్కల వేర్లు మురిగిపోయే ప్రమాదం ఉంటుంది. అందులోనూ మిట్టమధ్యాహ్నం ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లు పెట్టవద్దు. సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాతే మొక్కలకు నీళ్లు పోయాలి. ఈ సమయమైతేనే.. నీళ్లు నేలలోకి ఇంకిపోవడానికి, వేర్లను చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.పెరటి తోటకు కలుపు మొక్కలు చేసే నష్టం అంతా ఇంతా కాదు. పోసే నీరు, వేసే ఎరువులో సింహభాగం.. అవే స్వీకరిస్తాయి. పెరటి మొక్కలను నిర్వీర్యం చేస్తాయి. కాబట్టి, మొక్కల సంరక్షణలో మొదట చేయాల్సిన పని 'కలుపు'ను ఏరివేయడం. ముఖ్యంగా కుండీలలో మీరు పెంచే మొక్క కాకుండా.. ఇంకా ఏ విధమైన మొక్కలు పెరిగినా వెంటనే తీసేయండి. అప్పుడు.. మీ మొక్కలకు బాగా పూలు పూస్తాయి, కాయలు కాస్తాయి.వసంత మాసంలో మొక్కల పెరుగుదల ఎక్కువ. ఈకాలంలో చీడపీడల బాధ తక్కువ. కాబట్టి, మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతుంటాయి. కాబట్టి, మొక్క మరింత ఆరోగ్యకరంగా ఉండాలంటే.. కత్తిరింపులు చేయాలి. క్రాసింగ్, దెబ్బతిన్న కొమ్మలు ఉంటే, వాటిని తొలగించాలి.మొక్కలు బాగా ఎదగాలని ఏ ఎరువులు పడితే అవి.. పరిమితికి మించి వాడటం మంచిదికాదు. మొక్కలకు సరిపోయేదే ఎన్నుకోవాలి. నత్రజని ఆధారిత ఎరువులు వేసవికి అనుకూలంగా ఉండటంతోపాటు మొక్కల పెరుగుదలనూ ప్రోత్సహిస్తాయి.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం





### పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సు

**అక్షర విజేత రాజవొమ్మంగి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం స్థానిక సచివాలయంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజలు వ్యాపారస్తులు తో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అంబేద్కర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా కొంత సమయం కేటాయిస్తూ స్వచ్ఛత కార్యక్రమం కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా ప్రతి వ్యక్తి నడవాలని అన్నారు తదనంతరం ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాల ని దీనివలన భూమిలో నీటి జలాలు తగ్గిపోతున్నాయని ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణం కలుషితం అవుతుందని వారు అన్నారు అనంతరం విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి సర్పంచ్ రమణి ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తహసిల్దార్ సత్యనారాయణ హెల్త్ వెలుగు డిపార్ట్మెంట్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# "పి వి టి జి గ్రామాలలో విద్యార్ధులకు సమిధ స్వచ్ఛంద సంస్థ వితరణ"

**అక్షర విజేత అనంతగిరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలాల గిరిజన గ్రామాలైన రెల్లాలపాలెం,మర్రిపాలెం, మూలపేట,రొబ్బసింగి,గోపవరం, రామన్నపాలెం,సీతకండి, బొంకులపాలెం, కొండసంత,పి.జి.పాలెం, చిట్టింపాడు,మల్లవరం మొదలైన పి వి టి జి గిరిజన గ్రామాలలో అనకాపల్లి జిల్లా యలమంచిలి కు చెందిన సంఘమిత్ర డెవలప్మెంట్ అసోసియేషన్ - సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ బుక్స్,పెన్నులు,వేరుశనగ చక్కిలు,గుడ్ డే బిస్కెట్స్ మరియు సంతూర్ సబ్బులు సుమారు 320 మంది పైగా పేద విద్యార్ధులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమిధ సంస్థ కార్యదర్శి డి వీరభద్రరావు మాట్లాడుతూ సంస్థ దాతల నుండి మరియు సంస్థ సభ్యుల నుండి విరాళములు సేకరించి,ముఖ్యంగా బాగా వెనుకబడి గిరిజన మారుమూల గ్రామాలలో చదువు కుంటున్న విద్యార్థులలో విద్యపై మక్కువ పెంచే దిశగా అదేవిధంగా స్కూల్ డ్రాపౌట్ కాకుండా ఉండే విధంగా విద్యార్ధులకు పైన తెలిపిన మెటీరియల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని మరియు మారుమూల






గిరిజన ప్రాంతములలో గల గ్రామాలలో సీజనల్ వ్యాధులకు గురి కాకుండా పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థములతో సులభంగా పౌష్టికాహారం తయారుచేసుకొని,ఆహారంగాతీసుకోవాలని తెలియజేశారు. సంస్థకు చెందిన ఆరోగ్య కార్యకర్తలు పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా త్రాగునీరు మరగ కాచి త్రాగాలని ముఖ్యంగా చేతి గోర్లు పెద్దవి కాకుండా అదేవిధంగా గోర్లలో మట్టి లేకుండా చేతులను శుభ్రంగా సబ్బు తో గాని బూడిద తో గాని శుభ్రపరచుకోవాలి సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సామాజిక కార్యకర్త సంజీవ్ వాడపల్లి మరియు సంస్థ ప్రోగ్రాం మేనేజర్ అయిన లగుడు వరహాల బాబు,సిబ్బందిసంధ్యారాణి,లక్ష్మి,అశ్వని,కర్రి నాగేశ్వరరావు, ఆదివాసీ హక్కుల కార్యకర్త నల్లి కళ్యాణ్,సామాజిక కార్యకర్త నెల్లూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానంపై సీఈసీ కీలక నిర్ణయం

ఆధార్ కార్డుకు ఓటర్ ఐడీని అనుసంధానం చేసే దిశంగా సీఈసీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఓటరు ఐడీల్లో అవకతవకలు జరుగుతన్నాయని ఇటీవల అనేక ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. నకిలీ ఓటరు జాబితా ద్వారా బీజేపీ.. మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో గెలిచిందంటూ టీఎంసీ ఇటీవల ఆరోపించిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓటరు కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేసే అంశంపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటూ యూఐడీఏఐ సీఈవోతో భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ (CEC Gyanesh Kumar) భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఎలక్టోరల్ డేటాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు (link voter ID with Aadhaar) తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వివిధ శాఖల అధికారులతో సీఈసీ మంగళవారం సమావేశం అవనున్నారని ఆ శాఖ వర్గాలు తెలిపారు. సుమారు 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఓటర్ ఐడీ కార్డు డూప్లికేట్ సమస్యకు మూడు నెలల్లో చెక్ పెట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఏప్రిల్ 30లోగా అన్ని జాతీయ, రాష్ట్రాలకు చెందిన పార్టీల నుంచి కూడా సూచనలు కోరతారని చెబుతున్నారు. అదేవిధంగా దీనిపై బూత్ స్థాయి ఏజెంట్లు, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లతో పాటూ ఎన్నికల ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు సీఈసీ వర్గాలు తెలిపాయి.ఓటర్ల జాబితాను ఆధార్ డేటాబేస్‌తో అనుసంధానించేందుకు చట్టం అనుమతిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసే అంశంపై ఎలాంటి గడువూ నిర్దేశించలేదని ప్రభుత్వం పార్లమెంట్‌లో తెలిపింది. అదేవిధంగా ఓటరు జాబితాలతో తమ ఆధార్ వివరాలను అనుసంధానించని వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించరని కూడా ప్రభుత్వం పేర్కొంది.



# మహిళ ప్రాణాలు తీసిన MRI స్కాన్.. వీరు జాగ్రత్తగా ఉండాలి..

కొద్దిరోజుల క్రితం ఎమ్ఆర్ఐ స్కానింగ్ కారణంగా ఓ మహిళ చనిపోయింది.స్కానర్ లోపల ఉండగానే ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలోనే.. స్కానింగ్ ఎంత వరకు సేఫ్.. స్కానింగ్ చేయించుకునే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?.. ఎవరు ఎమ్ఆర్ఐ చేయించుకోవటం సురక్షితం కాదు.మహిళ ప్రాణాలు తీసిన MRI స్కాన్.. వీరు జాగ్రత్తగా ఉండాలి.. ఏదైనా సమస్య తీవ్రంగా.. ఎక్కువ కాలం నుంచి వేధిస్తుంటే.. ఎమ్ఆర్ఐ స్కాన్ తీయించుకోమని డాక్టర్లు సలహా ఇస్తుంటారు. శరీరంలో బయటకు కనిపించని సమస్యలు ఏవైనా ఉంటే అందులో బయటపడతాయి. డాక్టర్లు ఆ సమస్య తీవ్రతకు తగ్గట్టు చికిత్స అందిస్తారు. మనుషుల ప్రాణాలు కాపాడే ఎమ్ఆర్ఐ స్కాన్ల కారణంగా ప్రాణాలు కూడా పోతున్నాయి. కొన్ని సార్లు మిషన్ తప్పుల వల్ల.. మరికొన్ని సార్లు ఎమ్ఆర్ఐ స్కాన్ చేసే సిబ్బంది తప్పుల వల్ల అమాయక రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. గత ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరుకు చెందిన ఓ మహిళ ఎమ్ఆర్ఐ స్కాన్ కారణంగా ప్రాణాలు కోల్పోయింది. స్కానింగ్ చేస్తుండగా..లోపలే ప్రాణాలు విడిచింది. ఏలూరు రూరల్ మండలం ప్రతికోళ్లంకకు చెందిన రామతులసమ్మ అనే మహిళకు గతంలో గుండెపోటు రావటంతో ఆపరేషన్ చేసిన



డాక్టర్లు పేస్ మేకర్ అమర్చారు. అప్పటి నుంచి డయాలసిస్ చేయించుకుంటోంది. ఈ నేపథ్యంలోనే డాక్టర్ సూచన మేరకు స్కానింగ్ కోసం వెళ్లింది. అక్కడి సిబ్బంది మెటల్ డిటెక్టర్ సాయంతో ఆమెను పరీక్షించకుండా స్కానింగ్ మిషన్‌లోకి పంపారు. రామతులసమ్మ లోపలే చనిపోయింది.

**ఎమ్ఆర్ఐ స్కానింగ్ వల్ల ఎవరికి ప్రమాదం?..**

సాధారణంగా ఎమ్ఆర్ఐ స్కానింగ్ అనేది చాలా సేఫ్. సాధారణ జనాలకు దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, ఏదైనా సమస్య కారణంగా శరీరంలో మెటల్‌ను అర్చినట్లు అయితే అలాంటి వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే.. ఎమ్ఐఆర్ఐ స్కాన్ బలమైన అయస్కాంత శక్తితో పని చేస్తుంది. దాని వల్ల శరీరానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, శరీరంలో అమర్చిన పరికరాలు పని చేయటం మానేసే అవకాశం ఉంది. అయస్కాంత, రేడియో తరంగాల సిగ్నల్స్ కారణంగా వేడి ఉత్పత్తి అవుతుంది. లోపల ఉన్న పరికరాలను కదల్చే అవకాశం కూడా ఉంది. ఇలా జరిగినపుడు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు.. కొన్ని సార్లు అలర్జీకి గురయ్యే అవకాశం కూడా ఉంది. ఒకవేళ అలర్జీ వచ్చినట్లయితే డాక్టర్ సలహా మేరకు మెడిసిన్స్ తీసుకుంటే సరిపోతుంది.

**వీరికి ఎమ్ఆర్ఐ స్కాన్ సురక్షితం కాదు..**

గుండెకు సంబంధించి.. కార్డియాక్ డివైజెస్ అయిన పేస్ మేకర్, ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డెఫిబ్రిలేటర్, కొన్ని రకాల న్యూరో స్టిములేటర్స్ సురక్షితం కాదు. ఇక, మెదడుకు సంబంధించి ..బ్రెయిన్ అనేయురిజమ్ క్లిప్స్, మెటల్ కాయిల్స్ లేదా రక్త నాళాల్లో అమర్చిన స్టంట్స్, మెటల్ క్లిప్స్, సర్జికల్ ప్రాసిజర్ కోసం వాడిన సుతరస్లు ఎమ్ఆర్ఐకి సురక్షితం కాదు. కొన్ని రకాల చెవి, పళ్ల ఇంప్లాంట్లు చేయించుకున్న వారికి ఎమ్ఆర్ఐ కారణంగా సమస్యలు వస్తాయి. మరీ ముఖ్యంగా ఐరన్, కోబాల్ట్, నికెల్ తో తయారు చేసిన వస్తువులు ఎమ్ఐఆర్ఐకి సురక్షితం కాదు

# చైనాలో షాకింగ్ ఉదంతం.. నాలుగు వేల మంది కస్టమర్లకు రెస్టారెంట్ పరిహారం

ఇద్దరు వ్యక్తులు చేసని పనికి అభాసుపాలపై ఓ చైనా రెస్టారెంట్ ఏకంగా 4 వేల మంది కస్టమర్లకు పరిహారం చెల్లించింది. ఈ ఉదంతం ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.చైనాలో తాజాగా షాకింగ్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఓ భారీ పొరపాటు కారణంగా ఇబ్బంది పడ్డ సుమారు 4 వేల మంది కస్టమర్లకు చైనా రెస్టారెంట్ చెయిన్ హాయ్‌డిలావో యాజమాన్యం పరిహారం చెల్లించుకుంది. ప్రస్తుతం ఈ ఉదంతం స్థానికంగానే కాకుండా నెట్టింట కూడా సంచలనానికి దారి తీసింది.పూర్తి వివరాల్లోకి వెళితే, షాంఘాయ్‌లోని రెస్టారెంట్ చెయిన్‌కు చెందిన ఓ బ్రాంచ్‌లో ఇద్దరు వ్యక్తులు ప్రైవేటు గదిలో విందు ఆరగించారు. ఆ సందర్భంగా వారు వంటగదిలో మరుగుతున్న సూప్‌లో మూత్ర విసర్జన్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో పెను కలకలానికి దారి తీసింది.దీంతో, సదరు సంస్థ ఇబ్బందుల్లో పడింది. అసలు ఘటన ఎక్కడ జరిగిందో తెలుకునేందుకు కూడా చాలా



సమయం పట్టింది. సిబ్బందికి శిక్షణ లేమి, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా లేకపోవడంతో ఈ ఘటన జరిగినట్లు అంగీకరించింది. దీనికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్టు పేర్కొంది. అసలేం జరిగిందీ తెలుసుకున్నాక విచారం వ్యక్తం చేసిన సంస్థ యాజమాన్యం పరిహారం ప్రకటించింది. ఈ ఘటనతో ప్రభావితమైన సుమారు 4 వేల మందికి పరిహారం చెల్లిస్తున్నట్టు పేర్కొంది. మరోసారి ఇలా జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. అస్సలు మర్యాద లేదు.. సాటి భారతీయుడిని తిట్టిపోసిన ఎన్నారై!అయితే, కస్టమర్లకు ఎంత మొత్తం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ఘటనపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టు వెల్లడించింది. కోర్టులో న్యాయపోరాటం ప్రారంభిస్తున్నట్టు పేర్కొంది. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అమెరికాలోని న్యూహాంప్‌షైర్‌లో ఇటీవల దాదాపు ఇలాంటి ఘటన వెలుగు చూసింది. పచారీ సామాన్ల షాపులో ఓ కంటెంట్ క్రియేటర్ మూత్ర విసర్జన్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. రంగంలోకి దిగిన పోలీసులు సదరు కంటెంట్ క్రియేటర్‌ను అదుపులోకి తీసుకున్నారు.


Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com